తప్పులు లేకుండా సర్వే చేపట్టాలి

పాత బాన్సువాడలో సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి, అధికారులు

ధర్మారెడ్డిలో డోర్‌కు వేసిన స్టిక్కర్‌ను పరిశీలిస్తున్న డీఎల్పీవో సురేందర్

బాన్సువాడ/నాగిరెడ్డిపేట/లింగంపేట/బాన్సువాడ రూరల్/కామారెడ్డి/ రాజంపేట్/రామారెడ్డి/గాంధారి, నవంబర్ 7: ఎలాంటి తప్పులు లేకుండా ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎన్యుమరేటర్లకు అధికారులు సూచించారు. పాత బాన్సువాడలోని డబుల్ బెడ్ రూం కాలనీ కొనసాగుతున్న సర్వేను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సర్వే చేస్తున్న తీరును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ప్రియాంక, వెంకట్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి, అధికారులు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో చేపట్టిన సర్వేను డీఎల్పీవో సురేందర్ గురువారం పరిశీలించారు. సర్వే చేపట్టిన ఇండ్లకు అతికించిన స్టిక్కర్లతోపాటు సర్వే వివరాలను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేశ్, సిబ్బంది ఉన్నారు. లింగంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే రెండో రోజు కొనసాగింది. సర్వేను ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మల్హారీ పరిశీలించారు. సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు అధికారులు సలహాలు ఇచ్చారు. ఎల్లమ్మ తండా, పోతాయిపల్లి, కోమట్‌పల్లి, లింగంపేట, పోల్కంపేట, మెంగారం, బోనాల్ గ్రామాల్లో సర్వేను అధికారులు పరిశీలించారు. బాన్సువాడ మండలంలోని బోర్లం, ఇబ్రహీంపేట్, తిర్మలాపూర్, దేశాయిపేట్, హన్మాజీపేట్, తాడ్కోల్ తదితర గ్రామాల్లో ఇంటికి గుర్తింపు స్టిక్కర్లు వేయడంతోపాటు సర్వే చేస్తున్నారు. దేశాయిపేట్‌లో ఎంపీడీవో బషీరుద్దీన్, బోర్లం గ్రామంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు, ఎంపీవో సత్యనారాయణరెడ్డి సర్వే తీరును పరిశీలించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 47వ వార్డులో ఇంటికి వెళ్లి స్టిక్కర్లు వేసి కుటుంబ యజమాని పేరు, ఇంటి, ఫోన్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, నాయకులు లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజంపేటతోపాటు అన్ని గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి కుటుంబాల గుర్తింపు వివరాలను నమోదు చేసుకొని స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఎంపీడీవో రాజేశం, ఎంపీవో రఘురాం, ఏఎస్‌వో ప్రకాశ్, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటరు పాల్గొన్నారు. బిచ్కుంద మండలం మాన్యాపూర్‌లో నిర్వహిస్తున్న సర్వేను ఎంపీవో కృష్ణ పరిశీలించారు.రామారెడ్డి మండలం మోషంపూర్, అన్నారం తదితర గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఎంపీడీవో తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఇప్పటి వరకు 8,950 ఇండ్లను లిస్టింగ్ చేశామని ఎంపీడీవో తెలిపారు. గాంధారితోపాటు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో లక్ష్మీనారాయణ పరిశీలించారు. సీనియర్ అసిస్టెంట్ భక్తీయారుద్దీన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ఉన్నారు.

కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దు

తేమశాతాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహాన్

భిక్కనూరు, నవంబర్ 7 : ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్ చౌహాన్ మార్కెట్ కమిటీ సిబ్బందికి సూచించారు. భిక్కనూరు మార్కెట్ యార్డులో ఉన్న కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కుప్పలు, తేమ శాతాన్ని ఆయన కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకువాలని రైతులకు సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో రంగానథ్, మండల ప్రత్యేకాధికారిణి, డీపీఆర్వో, సివిల్ సప్లయ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు ఉన్నారు.

'బ్రేక్ ద సైలెన్స్' వీడియో ప్రదర్శన

ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7: యునెస్కో సూచనల మేరకు మండలంలోని అడవి లింగాల్ జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు అంతర్జాతీయ బ్రేక్ ద సైలెన్స్ వీడియో ప్రదర్శన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల్లో మానవీయ విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం, ఉపాధ్యాయులు తెలిపారు.

రోడ్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7 : పట్టణంలోని రెండో వార్డులో అధ్వానంగా మారిన రోడ్డును మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ గురువారం పరిశీలించారు. బస్టాండుకు దిగువన ఉన్న కాలనీ రోడ్డు గుంతలుగా మారి, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి.. మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, నునుగొండ శ్రీనివాస్, జంగం నీల కంఠం అప్ప, సంగని పోచయ్య ఉన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ చెట్టు నరికివేత

గండివేట్ రోడ్డు పక్కన నరికివేసిన చెట్లు

గాంధారి, నవంబర్ 7 : హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండివేట్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను కొందరు వ్యక్తులు నరికివేస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో రోడ్ల వెంట వెళ్లే వారికి ఆహ్లాదంతో పాటు చల్లని నీడనిచ్చే ఉద్దేశంతో రోడ్లకు ఇరువైపులా అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మొక్కలను నాటించారు. ప్రస్తుతం ఆ చెట్లను కొందరు వ్యక్తులు తమ పంట పొలాల వద్ద పక్షులు వాలకుండా, కోతులు రాకుండా నరికివేస్తున్నారు. కామారెడ్డి, బాన్సువాడ ప్రధాన రహదారి నుంచి గండివేట్ వరకు ఉన్న అవెన్యూ ప్లాంటేషన్ చెట్లను నరికేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులతోపాటు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

పాఠశాలకు క్రీడాసామగ్రి అందజేత

క్రీడాసామగ్రిని అందజేస్తున్న సభ్యులు

రాజంపేట్, నవంబర్ 7 : మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రీన్‌కో సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ తలమడ్ల శాఖ ఏజీఎం ఏసుబాబు, ఎస్‌జీ భాషా రూ.30వేల విలువైన క్రీడా సామగ్రిని గురువారం ప్రధానోపాధ్యాయుడు భిక్షపతికి అందజేశారు. గ్రీన్‌కో సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భగత్, చక్రపాణి, దయాకర్, ఆంజనేయులు, నారాయణ, ప్రభాకర్, వనిత, నర్సింహారెడ్డి, అనిత, నర్సింహులు, బాలయ్య, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED HELPERS
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

రామారెడ్డి, నవంబర్ 7 : రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలో వెలసిన కాలభైరవస్వామి జన్మదిన వేడుకల వాల్ పోస్టర్లను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ సిబ్బంది వేడుకలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభురాం చంద్రం, ఆలయ పూజరి శ్రీనివాసశర్మ ఉన్నారు.

కాపర్‌వైర్ చోరీ

బాన్సువాడ రూరల్, నవంబర్ 7 : బాన్సువాడ మండలం సంగోజీపేట్ గ్రామంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్‌ను చోరీ చేశారు. గురువారం ఉదయం రైతులు గమనించి ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించగా, అందులోని కాపర్ వైర్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని రైతులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసి బిగించాలని రైతులు కోరారు.

విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

మాచారెడ్డి, నవంబర్ 7 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యా ప్రమాణాలను పెంపొందించాలని మాచారెడ్డి ఎంఈవో సురభి దేవేందర్‌రావు అన్నారు. మండలంలోని లచ్చాపేట గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు, సీఆర్పీ నరేశ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా శ్రావణ్ కుమార్

కామారెడ్డి, నవంబర్ 7 : కామారెడ్డి జిల్లా నూతన ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా శ్రావణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రావణ్‌కుమార్ మంచిర్యాల జిల్లా నుంచి కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా పని చేసిన రమేశ్‌బాబు కరీంనగర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఈని కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న, కార్యదర్శి సాయాగౌడ్, జేఏసీ చైర్మన్ బ్రహ్మం, డివిజన్ అధ్యక్షుడు రఘుకుమార్, లక్ష్మణ రావు, ప్రతినిధులు చంద్రకాంత్, రహీం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రకాశ్..

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7 : ఎల్లారెడ్డి ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రకాశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన ఎంపీడీవో లక్ష్మి డిప్యుటేషన్‌పై జిల్లా పరిషత్‌కు బదిలీ కాగా.. ఆమె స్థానంలో ప్రకాశ్ బాధ్యతలు చేపట్టారు. ఆయనకు బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌గౌడ్, బబ్లూ, దయాకర్, రవి, నాగరాజు, సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు.

బాలల హక్కులపై అవగాహన

లింగంపేట, నవంబర్ 7 : మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కులపై బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. బాలల హక్కులు, విధులపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది మోహన్, సూర్యప్రకాశ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

రిజిష్టర్లను పరిశీలిస్తున్న ఎంఈవో ప్రవీణ్‌కుమార్

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 7 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రతన్‌సింగ్ తండా, సముందర్ తండా పాఠశాలలను గురువారం సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులకు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో స్టడీ అవర్స్ పరిశీలన

బాన్సువాడ, నవంబర్ 7 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి విద్యార్థుల స్టడీఅవర్స్‌ను గురువారం పరిశీలించారు. విద్యార్థులు కష్ట పడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివకుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు మహ్మద్ ఎజాస్, దాసరి శ్రీనివాస్, అధ్యాపకులు ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

కలిసిమెలిసి ఉండాలి

మాచారెడ్డి, నవంబర్ 7 : ఎస్సీ వర్గీకరణ జరిగినా మాదిగలు, మాలలు కలిసి మెలిసి ఉండాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్రకార్యదర్శి వెంకట్రాములు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణకు వ్యతిరేకం కాదని, మాలసోదరులు బుధవారం విలేకరుల సమావేశంలో ప్రకటించారని, వారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, బాబు, జాన్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నిజాంసాగర్, నవంబర్ 7 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను శుక్రవారం నిజాంసాగర్ విద్యుత్ ఉప కేంద్రంలో నిర్వహించనున్నట్లు బాన్సువాడ డీఈ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వేదిక చైర్మన్ నారాయణ, టెక్నికల్ మెంబర్ రామకృష్ణ హాజరు కానున్నారని, విద్యుత్ వినియోగదారులు వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో డైరెక్టర్

మాచారెడ్డి, నవంబర్ 7 : మండలంలోని అక్కాపూర్ గ్రామంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాచారెడ్డి విండో డైరెక్టర్ చింతల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, బాబు, వెంకటరెడ్డి, రాజలింగం, నారాయణ, దుర్గయ్య, చంద్రం, బాల్‌నర్సు, నర్సింహులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బొల్లారం విద్యార్థుల ఎంపిక

మద్నూర్‌లో ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నాగిరెడ్డిపేట/మద్నూర్, నవంబర్ 7 : నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సుకుమార్‌గౌడ్ తెలిపారు. పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న కిషన్, నవీన్ ఇటీవల నిర్వహించిన అండర్ -17 ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులతోపాటు పీడీ సుకుమార్‌గౌడ్‌ను ఎంఈవో భాస్కర్, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. మద్నూర్‌లోని గురుకుల పాఠశాలకు చెందిన శ్రీకాంత్, రాజు అండర్-14లో, కరణ్, రుతిక్, జగదీశ్ అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ గంగాకిశోర్ తెలిపారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో వికారాబాద్ జిల్లా తాంతూర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు సుమన్, గణేశ్, సంతోష్, సిబ్బంది వారిని అభినందించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్‌కు ఇద్దరు విద్యార్థులు..

నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోని గోపాల్‌పేట ఉన్నత పాఠశాలకు చెందిన టి.అర్చన, కుల్దీప్‌సింగ్ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ సభాత్ కృష్ణ తెలిపారు. ఈనెల 9న నిర్మల్‌లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు రాము, కవిత అభినందించారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసమే చేపపిల్లల విడుదల

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7: మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే వంద శాతం సబ్సిడీపై జిల్లావ్యాప్తంగా చెరువుల్లో చేపపిల్లలను విడుదల చేస్తున్నామని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్దచెరువులో గంగమ్మకు పూజలు చేసి, స్థానిక నాయకులతో కలిసి చేపపిల్లలను గురువారం విడుదల చేసి మాట్లాడారు. మండలంలోని 11 సొసైటీల పరిధిలోని 45 చెరువుల్లో 6 లక్షల 63 వేల 405 చేపపిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. పెద్ద చెరువులో కట్ల, మ్రిగాల, రోహు జాతికి చెందిన 76 వేల చేపపిల్లలను వదిలినట్లు వివరించారు. అనంతరం మండలంలోని 11 సొసైటీల పరిధిలోని మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంపీడీవో ప్రకాశ్, నాయకులు నునుగొండ శ్రీనివాస్, మంచిర్యాల విద్యాసాగర్, జంగం నీల కంఠం అప్ప, ఎరుకల సాయిలు, సాయి బాబ, సంగని పోచయ్య, తిరుపతి, ఎఫ్ ఏలు సురేశ్‌గౌడ్, శ్వేత పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి పెద్దచెరువులో చేపపిల్లలను విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పొలం బాట పట్టిన విద్యుత్ అధికారులు

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బిచ్కుంద, నవంబర్ 7 : మండలంలోని శాంతాపూర్ గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారి ఇన్‌చార్జి డీఈ ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ బోరుబావుల వద్ద కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. రైతులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చెట్టు కొమ్మలు తొలగించడం తదితర వాటిపై అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలు ఉంటే 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ పవన్, సబ్ ఇంజినీర్ రవి శంకర్, లైన్‌మన్ బస్వంత్, మల్లికార్జున్ రావు, మహేశ్, బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు నియంత్రణపై అవగాహన

భిక్కనూరు, నవంబర్ 7 : భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు నియంత్రణపై గురువారం యువతకు అవగాహన కల్పించినట్లు ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు వినియోగంతో జరిగే అనర్థాల గురించి వివరించారు. జాతీయ ముక్త్ భారత్ కోసం ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలిపర్ల అందజేత

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7 : ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద కొనుగోలు కేంద్రాల సిబ్బందికి క్యాలిపర్ (సన్నరకపు ధాన్యాన్ని పరిశీలించే యంత్రం)లను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మారెడ్డి రజితారెడ్డి గురువారం అందజేశారు. ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్ మండలాల సొసైటీ సీఈవోలకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన

డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో మౌలిక వసతులు పరిశీలిస్తున్న అధికారులు

లింగంపేట, నవంబర్ 7 : మండలంలోని ఎల్లమ్మ తండాలో డబుల్ బెడ్ రూం ఇండ్లను అధికారులు గురువారం పరిశీలించారు. ఇండ్ల వద్ద తాగునీటి పైప్‌లైన్ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, మురికి కాలువలను పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తండాను సందర్శించి, సౌకర్యాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. పరిశీలించిన వారిలో ఎంపీడీవో నరేశ్, పంచాయతీరాజ్ డీఈఈ గిరి, మండల పంచాయతీ అధికారి మల్హారీ ఉన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

బిచ్కుంద, నవంబర్ 7 : మండలంలోని గుండెనమ్లి గ్రామానికి చెందిన మాటూరు నవీన్, తుప్‌దాల్ గ్రా మానికి చెందిన చప్టె రాజు, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ గ్రామానికి చెందిన పుట్టపర్తి పండరి ఫోన్లు పోగొట్టుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్లను ఎస్సై మోహన్‌రెడ్డి గురువారం బాధితులకు అందజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

కామారెడ్డి, నవంబర్ 7 : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ గురువారం ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 మధ్యాహ్నం 2 గంటలకు వరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9492874006 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు, రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షుడు జమీల్ హైమద్, డాక్టర్ పుట్ట అనిల్ కుమార్, సలహాదారు చంద్రశేఖర్, వెంకటరమణ, శివ కుమార్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య

గాంధారి, నవంబర్ 7 : అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో చోటు చేసుకుంది. గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గండివేట్ గ్రామానికి చెందిన ద్యానబోయిన నాగవ్వ(71) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. మంగళవారం సీతాయిపల్లి గ్రామంలోని వైద్యుడి వద్దకు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు తెలిపింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కొడుకు భాస్కర్ అన్ని చోట్ల వెతుకగా, గ్రామ సమీపంలోని పీర్ల బావి వద్ద వృద్ధురాలి చెప్పులు ఉన్నాయని అనుమానంతో అగ్నిమాపక సిబ్బందితో బావితో వెతికించగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీ నుంచి డీజిల్ చోరీ

భిక్కనూరు, నవంబర్ 7 : దాబా వద్ద పార్కింగ్ చేసిన లారీ నుంచి డీజిల్ చోరీ చేసిన ఘటన భిక్కనూరులో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరులోని సిద్ధరామేశ్వర్ నగర్ గ్రామానికి వెళ్లే దారి సమీపంలో ఉన్న దాబా ఎదుట మహారాష్ట్రకు చెందిన లారీ డ్రైవర్ భోజనం చేసి లారీలో నిద్ర పోయాడు. గురువారం ఉదయ